క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



తాగునీరు అందిస్తున్న సత్యనారాయణమూర్తి

మధిర: మధిర పట్టణంలోని క్లబ్ కాంప్లెక్స్ ఎదురుగా పుల్లఖండం వారి శ్రీరామ టవర్స్ వద్ద ప్రముఖ వ్యాపారవేత్త పుల్లఖండం సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. రోజురోజుకు ఎండలు పెరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం పట్టణానికి వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వారానికి ఒక రోజు చల్లని మజ్జిగను కూడా అందించనున్నట్లు తెలిపారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న నరసింహారావు

మధిర: పలువురు నిరుపేదలకు కోనా సత్యనారాయణ గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుగ్గల దీక్షిత పుట్టినరోజు సందర్భంగా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న ఆరుగురు నిరుపేదలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు కోనా నరసింహారావు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లఖండం చంద్రశేఖర్, వేముల విశ్వనాథం, వెంకయ్యమ్మ, లంకా కొండయ్య, టీవీఎం వాకర్స్ పాల్గొన్నారు.

రేపు ఆలయంలో మహా అన్నదానం



సొసైటీ చైర్మన్ భూక్యాలాలు

ఏన్కూరు: మండలంలోని నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఈ నెల 16న మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు తెలిపారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాచారం మంగళవారం ఉదయం 10.30 గంటలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఉదయం 9 గంటలకు అందరు గార్ల ఒడ్డు శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయానికి చేరుకొని అక్కడ పూజలు చేసి అనంతరం ద్విచక్రవాహనాలపై నాచారం ర్యాలీగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

తల్లాడ: మండలంలోని రామానుజవరం గ్రామంలో ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామనుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, మండల పరిషత ఉపాధ్యక్షురాలు శీలం శివపార్వతి ఆధ్వర్యంలో నల్ల చెరువు సమీపంలో విగ్రహం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దావీదు, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, రామక్రిష్ణారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

తండ్రికి తలికొరివి పెట్టిన తనయ



తండ్రికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కుమార్తె గంగ

సత్తుపల్లిటౌన్: తండ్రికి తనయ తలకొరివి పెట్టిన సంఘటన సత్తుపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కామెర్ల నరసింహులు (75) గుండెపోటుతో మృతి చెందాడు. అతని కుమారుడు కామెర్ల పెద్దిరాజు నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. కుమార్తె గంగ తలకొరివి పెట్టే బాధ్యతను చేపట్టింది. కుమారుడు లేని లోటును కుమార్తె భర్తీ చేసి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

స్థలాలిచ్చారు.. సౌకర్యాలు మరిచారు

- పగుళ్లు వచ్చిన సీసీరోడ్లు.. ముందుకు కదలని డ్రెయినేజీ మురుగు
- కలుషితమవుతున్న తాగునీరు..
- శ్మశాన వాటిక, పీర్ల చావిడి, ఈద్గాలకు స్థలాలు కరువు..
- కొమ్మేపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్ కాలనీ వాసులగోడు



కొమ్మేపల్లి భూ నిర్వాసితులకు కేటాయించిన కాలనీ వ్యూ



కాలనీలో పగుళ్లు వచ్చిన సీసీరోడ్డు



మురుగునీరు, చెత్తా చెదారంతో నిండిన సైడ్ డ్రెయినేజీలు

సత్తుపల్లిరూరల్: సింగరేణి సంస్థ తమ భూములను తీసుకొని ఈ గ్రామంలోని ప్రతి కుటుంబానికి వేరే చోట భూములు కేటాయించి.. అన్ని సౌకర్యాలతో కాలనీని ఏర్పాటు చేస్తామని ఉన్నతాధికారులు సైతం గ్రామసభలు పెట్టి హామీ ఇచ్చారు. భూములు తీసుకొని కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా సత్తుపల్లి శివారులోని అయ్యగారిపేట రెవెన్యూ పరిధిలోని 171వ సర్వే నంబర్‌లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద కొమ్మేపల్లి భూ నిర్వాసితులకు 2018లో 229 మందికి రెండు కుంటలు చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చారు. దీంతో ఇళ్లు నిర్మించుకోక కొందరు.. అష్టాకష్టాలు పడి నిర్మించుకున్నా మరికొందరు ఇబ్బందులు పడుతున్నారు. అంతంత మాత్రంగానే సీసీరోడ్డు, డ్రెయినేజీలు, వాటర్ ట్యాంక్ నిర్మించారు. కొమ్మేపల్లి గ్రామంలో మసీదు స్థలం 13 సెంట్లు ఉంటే.. ఆర్అండ్ఆర్ సెంటర్ 5 సెంట్లు మాత్రమే కేటాయించారు. ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ మసీదు నిర్మాణం చేపట్టలేదని ముస్లింలు వాపోతున్నారు.

ఇంకా అందని పరిహారం..

ఇంకా కొమ్మేపల్లి గ్రామంలో వ్యవసాయ భూములకు, వ్యవసాయ బోర్లకు పరిహారం అందక పోవటంతో ఇబ్బందులకు గురౌతున్నారు. ఉదాహరణకు కొమ్మేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 26లో ఉన్న భూములను సింగరేణి, రెవెన్యూ అధికారులు సేకరించి భూ నిర్వాసితులకు పరిహారం అదించారు. కానీ షేక్ జహీర్ అహ్మద్ 10 కుంటలు, దేశిరెడ్డి వీరారెడ్డి 11 కుంటల భూములకు మాత్రం పరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా ఆక్రమించుకొన్నారని, జేవీఆర్ ఓసీ-2 అధికారులు సైతం మట్టి పోశారని బాధితులు వాపోతున్నారు.

మురుగునీటితో ఇబ్బందులు..

కాలనీలో నిర్మించిన సీసీరోడ్లు కొన్నిచోట్ల ఇప్పటికే పగుళ్లు వచ్చాయి. డ్రెయినేజీల్లో మురుగు నీరు ఎటూ వెళ్లాలో తెలియని పరిస్థితి. దీంతో అక్కడ నిల్వ ఉండి దుర్వాసనతో పాటు దోమలకు నివాసాలుగా మారాయన్నారు. నెలలు గడుస్తున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆర్అండ్ఆర్ సెంటర్‌కు చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడంతో వర్షాలకు వరదనీరు ఆర్అండ్ఆర్ సెంటర్‌లోని ఎస్టీ కాలనీలోకి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

కొమ్మేపల్లిలో ఉన్నా.. ఆర్అండ్ఆర్‌లో కేటాయింపు నిల్..

కొమ్మేపల్లి గ్రామంలో ముస్లిం శ్మశానవాటిక(ఖబరాస్థాన్) స్థలం 1.20 ఎకరాలు, ఈద్గాకు 20 కుంటలు, జాన్‌పాడ్ షహీద్ జెండా చెట్టు స్థలం, పీర్ల చావడీలకు స్థలాలు ఉన్నాయి. కానీ రెవెన్యూ అధికారులు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొమ్మేపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్‌కు ఈ స్థలాలు ఎదుకు కేటాయించలేదని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఆర్అండ్ఆర్ సెంటర్‌లో ఉన్న గిరిజనులకు సైతం చర్చి, దేవాలయం, శ్మశానవాటికలకు స్థలాలు కేటాయించలేదు. ఈ విషయమై పలుమార్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రెవెన్యూ, ఆర్డీఓ, కలెక్టర్, సింగరేణి జనరల్ మేనేజర్ లకు దరఖాస్తు చేసుకున్నా మమ్ములను కనికరించిన నాథుడే కరువయ్యారని కాలనీ వసులు వాపోతున్నారు.

హెల్త్ సెంటర్‌ను తరలించొద్దు..

ఆర్అండ్ఆర్ సెంటర్‌లో హెల్త్ సెంటర్ భవన నిర్మాణం కోసం సింగరేణి, రెవెన్యూ అధికారులు టెండర్లు పిలిచి రెండు కుంటల స్థలంలో ఇటీవల నిర్మాణం కోసం ముగ్గు సైతం పోశారు. ఈ భవనాన్ని ఇక్కడి నుంచి అయ్యగారిపేట గ్రామానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని, తమ కాలనీకి మంజూరైన హెల్త్ సెంటర్‌ను మరోచోటికి తరలించటానికి వీలు లేదని కాలనీ వాసులు వాపోతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి..



నాకు ఆర్అండ్ఆర్ కాలనీలో ఇళ్ల స్థలాన్ని కేటాయించడంతో నేను ఇళ్లు కట్టుకున్నాను. కానీ ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ల్యాండ్‌ఎక్వేషన్ ఆఫీసర్ కల్లూరు ఆర్డీఓలు భూమిని నిర్ధారించి సింగరేణి వారికి ఉత్తర్వ్యూలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తారు. కానీ ఐదేళ్లు గడిచినా.. మౌళిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు.

– ఎస్‌కే మౌలాలీ, కొమ్మేపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్

దోమలతో ఇబ్బంది పడుతున్నాం..



సింగరేణిలో భూములు కోల్పోవటంతో సింగరేణి సంస్థ ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో సత్తుపల్లి శివారులోని సింగరేణి క్వార్టర్స్ పక్కన భూములు కేటాయించారు. ఐదేళ్లు గడుస్తున్నప్పటికీ కాలనీలో నిర్మించిన డ్రెయినేజీలలో మురుగునీరు ఎటూ వెళ్లకపోవటంతో దోమలతో ఇబ్బంది పడుతున్నాం. దుర్వాసన వెదజల్లుతోంది. సైడ్ డ్రెయిన్లు శుభ్రం చేయక నెలలు గడుస్తున్నా.. మమ్ములను ఎవరూ పట్టించుకోవడం లేదు.

– మానికల దుర్గా, కొత్తకొమ్మేపల్లి కాలనీ

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



కరపత్రాలు అందజేస్తున్న సంభాని చంద్రశేఖర్‌రావు

పెనుబల్లి: పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. పెనుబల్లి మండలంలోని అడవిమల్లేల, బయ్యన్నగూడెం గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటికి తిరుగుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెలికాని రాజబాబు, ఉపాధ్యక్షుడు వడ్లమూడి కృష్ణయ్య, కొండపల్లి శ్రీనివాసరావు, ఈడా కమలాకర్, పామర్తి నైస్ బాబు, సత్యనారాయణ, మరీదు వెంకట్రావు, గుగులోతు రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

పెనుబల్లి: మోటారు సైకిల్ మెకానికల్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడిగా ఎండీ ఈసూబ్, ఉపాధ్యక్షుడిగా మద్దెల రమేష్, కోశాధికారిగా శ్రీనివాసాచారి, కార్యదర్శిగా మస్తాన్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా ముస్తఫా, మున్నా, హసన్‌లను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన మెకానిక్‌ల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు

వేసవిలో హాయిగా నీడనిస్తున్న చెట్లు



చెట్ల నీడన వాహనాలను నిలుపుకుని సేద తీరుతున్న లారీ డ్రైవర్లు

కొణిజర్ల: మండలంలో రాష్ట్రీయ రహదారికి ఇరువైపులా భారీగా పెరిగిన చెట్లు వేసవిలో ఎండతీవ్రత బాగా ఉన్నప్పటికీ వాహనదారులు సేదతీరడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మండల కేంద్రం కొణిజర్లకు పల్లిపాడుకు మధ్య రాష్ట్రీయ రహదారికి ఇరువైపులా ఉన్న పెరిగిన చెట్లు చల్లని నీడను కలిపిస్తున్నాయి. దీంతో మధ్యాహ్నం పూట ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో లారీ డ్రైవర్లు తమ వాహనాలను ఈ చెట్ల కింది నిలిపి సేద తీరుతున్నారు. ఎండ తీవ్రత తగ్గిన తర్వాత తిరిగి ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. వేసవిలో చల్లదనాన్ని పంచుతున్న ఇలాంటి చెట్లు రోడ్డుకు ఇరువైపులా అన్ని గ్రామాలలో నాటితే బాగుంటుందని వాహనదారులు అభిప్రాయ పడుతున్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

బోనకల్: మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన కోడె ఉదయ్‌కుమార్ అనే విద్యార్థి ఎంసెట్ ఎగ్జామ్ రాసేందుకు బైక్ పై ఖమ్మం వెళ్తున్నాడు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉదయ్‌కుమార్‌కు గాయాలు కావడం తోపాటు ఛాతినొప్పి రావడంతో 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీంతో అతను ఎంసెట్ ఎంట్రన్స్ రాయలేకపోయాడు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ఏన్కూరు: మండల కేంద్రంలో గుండెపోటుతో ప్రముఖ వ్యాపారి గుమ్మడెల్లి నాగేశ్వరరావు(64) ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతికి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు.

బైక్‌పై నుంచి జారిపడి మహిళకు గాయాలు

బోనకల్: ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం ఊటుక్కూరు గ్రామానికి చెందిన పారా ప్రమీల అనే మహిళ ద్విచక్ర వాహనంపై పెంట్యాలవారిగూడెం గ్రామంలో బంధువుల ఇంట్లో ఆదివారం శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద బైక్‌పై నుంచి జారిపడి గాయాలయ్యాయి. 108లో ప్రథమ చికిత్స అందించి మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చిన్నగోపతిలో ఘనంగా బీరప్ప కొలుపు



చిన్నగోపతిలో లింగాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న కురమలు



చెరువులో లింగాలను వెతుకుతున్న కురమలు

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతిలో కురమల ఆరాధ్య దైవం బీరమయ్య కొలుపు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ముత్యాలమ్మకు ప్రభ కట్టు వేడుక నిర్వహించారు. బియ్యం కొల పట్టుట, చెరువు దగ్గర గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువులో దాచి పెట్టిన లింగాల వెతుకులాట వేడుక నిర్వహించారు. అనంతరం లింగమూర్తులను ఊరేగింపుగా గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శివసత్తులు నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సోమవారం బీరమయ్య కామరాతి అమ్మవారి కల్యాణం నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు చిన్నగోపతితో పాటు చుట్టు పక్కల గ్రామాల కురమ సోదరులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

‘జాబ్ మేళా’ను విజయవంతం చేయాలి



ఎర్రుపాలెంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి, జెడ్పీటీసీ కవిత



చింతకానిలో..

ఎర్రుపాలెం/చింతకాని: ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఈ నెల 29న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ శీలం కవిత కోరారు. ఎర్రుపాలెం, చింతకాని మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆదివారం జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరావు, నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బుర్రా నారాయణ, శీలం ఉమామహేశ్వరి, గూడూరు రమణారెడ్డి, పోతురాజు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి ప్రశాంత్, గూడూరు నరసింహారెడ్డి, ఎం.వెంకయ్య, కూరెళ్ళ శంకర్, శ్రీపాలశెట్టి శ్రీనివాసరావు, కిలారు మనోహర్‌బాబు, నారపోగు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సీతారామయ్య, లకిరెడ్డి బాబురెడ్డి, నంజాల మాధవరావు, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, బందెల అశోక్, చల్లా వెంకటేశ్వర్లు, గోగుల శ్రీను, పొనకాల రాంబాబు, ఆడెపు శ్యాంసుందర్, షేక్ రహ్మతుల్లా తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ‘మన పల్లెకు - మన ఎమ్మెల్యే’



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి: తెలంగాణ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి కారేపల్లి మండలంలో ‘మన పల్లె – మన ఎమ్మెల్యే’కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభంకానునట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉమాశంకర్, సత్యనారాయణలు తెలిపారు. ఆదివారం కారేపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ స్వయంగా పల్లెల్లో పర్యటించి ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల ప్రారంభం వంటి పనులు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్, సంత చైర్మన్ ఐలయ్య యాదవ్, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, ఎఎంసీ డైరెక్టర్ నరేష్, సర్పంచ్ కుమార్, బీసీసెల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గౌస్ పాషా, శ్రీనివాసరావు, పద్మావతి, రఘు, హారు, కోటి తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా యాత్రకు తరలిన బీజేపీ నాయకులు



వైరా నుంచి ఏక్తా యాత్రకు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

వైరా: హనుమాన్ జయంతి సందర్భంగా కరింనగరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ఏక్తా యాత్రకు బీజేపీ వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, వైరా నియోజకవర్గ నాయకులు బీపీ నాయక్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు తరలి వెళ్లారు. వైరా టౌన్ అధ్యక్షుడు ఏలే భద్రయ్య, ఏన్కూరు మండల అధ్యక్షుడు నల్లబోతు రమేష్, కారేపల్లి మండల అధ్యక్షుడు ధనసిరి శ్రీను, జిల్లా నాయకులు భూక్యా సుజాత, దుద్దుకూరి కార్తిక్, రామ్మూర్తి, నరేష్, మల్లేష్, విజయ్, వినోద్, జ్యోతి, జిత్తా నాయక్, నాగేశ్వరరావు తదితరులు తరలి వెళ్లారు.

ఘనంగా హనుమాన్ జయంతి

వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని మండలాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయాలను అందంగా తీర్చిదిద్దారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పలు చోట్ల ఆలయ కమిటీలు అన్నదానాలు చేశాయి. ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



మధిర ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు



సత్తుపల్లి మెట్టాంజనేయ స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పూజలు



తల్లాడ: శోభాయాత్రలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



వైరారూరల్: లక్ష్మీపురంలో అన్నదానం చేస్తున్న మల్లు నందిని



కల్లూరులో ద్విచక్ర వాహనాలతో సమతా ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు



చింతకాని: జగన్నాథపురం ఆలయంలో..



ఏన్కూరులో..



ఎర్రుపాలెం: పెగళ్ళపాడులో..



కొణిజర్ల: సింగరాయపాలెంలో..



ముదిగొండలో..